GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్స్,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 05-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# రాళ్లకత్వలో అక్రమ కంకర క్వారీలు, క్రషర్ యూనిట్లపై గ్రామస్తుల పోరాటం

- హైకోర్టు, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతి
- దుమ్ము, శబ్ద కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో
- రైతుల పంటలు, భూములకు నష్టం.. ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని ఆవేదన
- ఉన్నతాధికారులకు వినతిపత్రాల ప్రతులు పంపిన గ్రామస్తులు

2లో

# నల్లమల్ల టైగర్ రిజర్వ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆరా!

- అచ్చంపేట అటవీ ప్రాంతంలోని పెద్దపులుల పరిస్థితిపై జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారితో చర్చ
- ప్రస్తుతం నల్లమల్లలో 44 పులులు,164 చిరుతపులు, ఒక్క లక్ష జింకలు, ఉన్నాయని సీఎంకు వివరించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, డిఎఫ్ఓ రేవంత్ చంద్ర

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి**

లనాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల్ల టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలోని పెద్దపులుల సంరక్షణ, వాటి సంఖ్య, అటవీ శాఖ చేపడుతున్న పరిరక్షణ చర్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. శనివారం ఊర్కొండపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఆలయ దర్శనం తదితర కార్యక్రమాల నిమిత్తం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో పులులు , చిరుతపులు, వన్యప్రాణుల పరిస్థితిపై ప్రత్యేకంగా ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నల్లమల్ల టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్‌లలో నమోదైన పెద్దపులుల అరుదైన ఛాయాచిత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. ఆ ఫోటోలను ముఖ్యమంత్రి ఆసక్తిగా పరిశీలిస్తూ నల్లమల్ల అటవీ ప్రాంతంలోని జీవవైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ చర్యల గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర నల్లమల్ల టైగర్ రిజర్వ్‌లో సంచరిస్తున్న

మిగతా 2లో

# విద్యా రంగాన్ని విషవలయంలోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మండిపాటులి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** రాష్ట్రంలో విద్యా రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును విషవలయంలోకి నెడుతోందని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్రంగా మండిపడ్డారు. ఖమ్మం లో గల సరిగమ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజు రీఎంబర్స్‌మెంట్ -- విద్యా రంగ సమస్యలు" అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్‌లో అంకెల గారడీ చేస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రూ. 3,23,000 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గారికి, మెజారిటీ వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. 10,000 కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడానికి చేతులు రావడం లేదా? అని ప్రశ్నించారు. రూ. 400 కోట్లతో కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల స్కీమ్‌లను తెస్తున్న ప్రభుత్వం, పేద విద్యార్థుల చదువుల బాధ్యతను మాత్రం విస్మరిస్తోందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి నెలా ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోసం నిధులు కేటాయించేవారని, కానీ నేడు బకాయిలు అందక విద్యాసంస్థలు కనీసం సిబ్బందికి జీతాలు ఇచ్చుకోలేని, టాయిలెట్లు కూడా కడుక్కోలేని దుస్థితిలోకి జారుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# నల్లమల్ల టైగర్ రిజర్వ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆరా!

పెద్దపులి చిత్రాన్ని అందజేశారు. నల్లమల్ల అటవీ ప్రాంత విశిష్టత, అక్కడి వన్యప్రాణుల సంపద, పెద్దపులుల సంరక్షణ కోసం అటవీ శాఖ చేపడుతున్న చర్యలను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేట డివిజన్ పరిధిలోని నల్లమల్ల టైగర్ రిజర్వ్‌లో ప్రస్తుతం ఎన్ని పెద్దపులులు ఉన్నాయో, వాటి సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారో, వేటగాళ్ల కదలికలను అరికట్టేందుకు ఎలాంటి నిఘా వ్యవస్థ అమల్లో ఉందో జిల్లా కలెక్టర్‌ను అటవీ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పులుల సంచార ప్రాంతాలు, వాటి ఆహార లభ్యత, అటవీ విస్తీర్ణం, వన్యప్రాణుల రక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. దీనికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యమంత్రి కి వివరిస్తూ, ప్రస్తుతం నల్లమల్ల టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో మొత్తం 44 పెద్దపులులు,164 చిరుత పులులు , 1 లక్ష జింకలు, ఇతర వన్యప్రాణులు ఉన్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు అటవీ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కెమెరా ట్రాప్‌లు, ప్రత్యేక పహారా బృందాలు, డ్రోన్ నిఘా, ఫీల్డ్ సిబ్బంది ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. పులుల సంచారాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో నమోదు చేస్తూ వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు నిరంతరం అమలు చేస్తున్నామని కలెక్టర్, అటవీ శాఖ అధికారి వివరించారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో పులుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం అక్కడి అటవీ పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యకరంగా ఉందనడానికి నిదర్శనమని అధికారులు వివరించారు. పెద్దపులులతో పాటు చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి కుక్కలు, సాంబార్ జింకలు, చీతల్ జింకలు, అడవి పందులు, నెమళ్లు తదితర అనేక రకాల వన్యప్రాణులు ఈ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నాయని తెలిపారు. నల్లమల్ల టైగర్ రిజర్వ్ జీవవైవిధ్య పరిరక్షణలో రాష్ట్రానికి అత్యంత కీలకమైన అటవీ ప్రాంతంగా గుర్తింపు పొందిందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. పులుల సంరక్షణతో పాటు అటవీ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని, అటవీ శాఖ సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తూ వన్యప్రాణుల రక్షణకు కట్టుబడి పనిచేస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లమల్ల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇస్తుందని, పులుల సంఖ్యను పెంపొందించే దిశగా అవసరమైన అన్ని చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని అధికారులతో జరిగిన చర్చ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని అటవీ సంపదను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, జీవవైవిధ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో బదిలీపై వచ్చిన జూనియర్ ఇన్స్పెక్టర్ కి ఘన సన్మానం

**మందమర్రి టౌన్ జులై 04 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా ఎస్ అండ్ పీసి డిపార్ట్మెంట్ కి జూనియర్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చిన బోయిన ఓదెలు ని మందమర్రి ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ,కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య శనివారం పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఇన్స్పెక్టర్ యొక్క సేవలను కొనియాడుతూ మందమర్రి ఏరియాలో కూడా డిపార్ట్మెంట్ యందు మరెన్నో సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని అన్నారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ జాయింట్ సెక్రటరీ కే జగన్నాథ చారి, ఫిట్ సెక్రెటరీ కే ఆర్ సంపత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రగిరి మురళి, జమేదార్ దశరథం, ఐఎన్టియుసి ఫిట్ కమిటీ కమిటీ సభ్యులు ఎస్ అండ్ పీసి సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన కోర్టు భవనాన్ని పరిశీలించిన డీఎల్ఎస్ఏ చైర్మన్



**మందమర్రి టౌన్ జులై 04 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలో సిఐఎస్ఎఫ్ బ్యారక్ నందు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన కోర్టు భవనాన్ని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ డీఎల్ఎస్ఏ చైర్మన్ నిర్మల శనివారం సందర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రారంభానికి ముందుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారని అన్నారు. న్యాయవాదులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సీనియర్ న్యాయవాదులు సందని, మేకల రాజన్న, ఆర్.ఆర్. రాములు, సత్తన్న, సదయ్య, రమణ, కిన్నెర్ల శ్రీనివాస్, రంజిత్ గౌడ్, కట్ల శ్రీనివాస్, అయిల్లా లక్ష్మణ్‌తో పాటు మందమర్రి మండలానికి చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుని స్వాగత కార్యక్రమంలో వల్లపు సుభాన్ యాదవ్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ హైదరాబాదులోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగత కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ స్వాగత కార్యక్రమంలో గడ్డం జనార్ధన్, మరాఠీ నరసరావు, తోట అమరేందర్ రెడ్డి, మేకం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికల పాఠశాలలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు

**ఆత్మకూరు(ఎం),జూలై04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ అదనపు సివిల్ జడ్జి వి. రత్నకుమారి, అడ్వకెట్లు నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, సోమ సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకి పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల గాని ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.మంగ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి.శివ పార్వతి, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల వల్ల పంట నష్టాన్ని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్బీవై) పరిధిలోకి తీసుకురావాలి: కవయిత్రి మంజుల పత్తిపాటి

**ఆత్మకూరు(ఎం),జూలై04/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కవయిత్రి, మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ, రైతు కష్టం అనేది కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, ప్రకృతి వైపరీత్యాలతో పాటు కోతులు, అడవి పందుల బెడద రైతన్నకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని అన్నారు. అడవుల నరికివేత వల్ల కోతులు, అడవి పందులు తమ సహజ ఆవాసాలను కోల్పోయి ఆహారం కోసం గ్రామాలు, నగరాల వైపు వస్తున్నాయని, వాటిని రక్షించడంతో పాటు రైతుల పంటలను కూడా కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో రైతులు పొలాల్లో కూరగాయలు, సజ్జలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేసేవారని, అయితే కోతులు, అడవి పందుల దాడుల కారణంగా ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు వరి, పత్తి సాగుకే పరిమితమవుతున్నారని తెలిపారు. అడవి జంతువుల దాడుల వల్ల జరిగే పంట నష్టాన్ని స్థానిక ప్రకృతి విపత్తుగా గుర్తించి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్బీవై)కింద రైతులకు పూర్తి పంట నష్టపరిహారం సకాలంలో అందేలా ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన నాయకులు

**బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్**



**చౌటుప్పల్, జులై 04,క్రైమ్ మిర్రర్:** సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత – ప్రత్యేక అవసరాలుగల పిల్లల వనరుల కేంద్రాన్ని శనివారం బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి లు కార్యదర్శి ముటుకులోజు రాఘవ , కోశాధికారి ఎండీ ఫరన్, ఫిజియోథెరపీ డాక్టర్ గుండేబోయిన రమేష్ యాదవ్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని దివ్యాంగులైన చిన్నారులలోని ప్రతిభను, కళానైపుణ్యాలను ప్రత్యక్షంగా తిలకించారు. పిల్లలు ప్రదర్శించిన చిత్రలేఖనం, పాటలు, ఆటపాటలకు ముగ్ధులై వారిని అభినందించారు. అనంతరం నలపరాజు రమేష్ మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు సమాజానికి భారం కాదన్నారు. వారంతా భవితకు వారధులని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం మనందరి బాధ్యతని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా వారికి నాణ్యమైన విద్య, వైద్యం, థెరపీ అందిస్తూ భరోసాగా నిలవాలన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిస్తాం

**సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**

**చౌటుప్పల్,జులై 4, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను, నేటి తరానికి చేరవేసి,వాటి సాధన కోసం నిరంతరం పోరాడుతామని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సిపిఎం పార్టీ పట్టణ ఆఫీస్ నందు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. భూస్వామ్య దోపిడి, సామాజిక, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటికీ ప్రజలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, రైతులు, కార్మికులు, పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమం చేస్తుందని తెలిపారు. కొమరయ్య ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, భావనల పెల్లి స్వామి, బొడ్డు రాజు, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల లక్ష్మయ్య, కొండే శ్రీశైలం లు పాల్గొన్నారు.



## షేర్స్ బజార్. పేరిట ప్రజలకు కుచ్చుటోపి పెట్టిన భూపాల్ నాయక్

- **అధిక వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు టోకరా....**
- **కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ ను నమ్మి మోసపోయిన పెట్టుబడిదారులు....**
- **సైబరాబాద్ ఈ.ఓ.డబల్యూ**
- **అధికారాలు ల ను ఆశ్రయించిన బాధితులు...**




**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** అధిక వడ్డీలు ఇస్తామంటూ నమ్మబలికి, అమాయక ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన 'కిసాన్ పరివార్' సంస్థల నిర్వాహకుడు భూపాల్ నాయక్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ పేరిట కంపెనీలను స్థాపించిన భూపాల్ నాయక్, పెట్టుబడిదారులను భారీగా ఆకర్షించి చివరకు బోర్డు తిప్పేశాడు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్

ఈ భారీ కుంభకోణానికి సంబంధించి గుజరాత్ పోలీసులు గతంలోనే భూపాల్ నాయక్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాగా, పది రోజుల క్రితం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు, తదుపరి విచారణ నిమిత్తం అతడిని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడిని గుజరాత్ నుండి హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు సమాచారం.

### సైబరాబాద్ సీపీ ఆఫీస్ మెట్లెక్కిన బాధితులు

తమకు జరిగిన అన్యాయంపై బాధితులు శనివారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 2022 నుంచి తాము ఈ సంస్థలో పెట్టుబడులు పెడుతున్నామని, ప్రారంభంలో ఏడాది పాటు సక్రమంగానే వడ్డీలు చెల్లించి, ఆ తర్వాత నమ్మించి ముంచేశారని మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోరంపై స్పందించిన పోలీసులు, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

### దేశవ్యాప్తంగా 6,000 మంది బాధితులు

ఈ కుంభకోణంలో దేశవ్యాప్తంగా సుమారు 6,000 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 1,200 మంది వరకు మోసపోయారు. మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా ఈ మోసం సాగింది.

### బాధిత మహిళ ఆవేదన:

"నా కూతురి పెళ్లి కోసం దాచుకున్న డబ్బులన్నీ ఎక్కువ వడ్డీ వస్తుందనే ఆశతో ఇందులో పెట్టుబడి పెట్టాను. తీరా వీళ్లు బోర్డు తిప్పేయడంతో వేరే దారి లేక అప్పులు చేసి కూతురి పెళ్లి చేయాల్సి వచ్చింది. మాలాంటి మధ్యతరగతి వాళ్లంతా రోడ్డున పడ్డారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని మాకు న్యాయం చేయాలి అన్ని వారు కోరారు. కంపెనీల పేరిట వేల కోట్లు వసూలు చేసిన ఈ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



**యాదాద్రి జిల్లా, జూలై 4, క్రైమ్ మిర్రర్ :** దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని ఆయన అడుగుజాడలలో పనిచేసే అవకాశం లభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమరయ్య మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం. రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలైన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందకు ఘన నివాళి అర్పించిన మిరియాల రాఘవరావు మిరియాల ప్రీతమ్

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా మదినగూడ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు , మిరియాల ప్రీతమ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామి వివేకానంద గారి బోధనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, శేషాచలం, రామాంజనేయులు, హరి, చరణ్ కాలనీవాసులు, పాల్గొని స్వామి వివేకానంద గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# వానకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**యాదాద్రి జిల్లా,జూలై 4, క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రంలో వానాకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తయ్యేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని 33 జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సున్నిత ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గత ఏడాదితో పోలిస్తే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వృధాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వానాకాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

**రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలి...**

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతోపాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు , రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించలన్నారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పరిశీలించా లన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక,సాత్విక్,జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యాధికారి బిక్షపతి , మిషన్ భగీరథ ఈ.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైక్ సెట్ అందజేసిన ట్రినిటీ పాఠశాల యాజమాన్యం



**చౌటుప్పల్,జూలై 4,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక ట్రినిటీ స్కూల్ యాజమాన్యం శనివారం మైక్ సెట్ ను చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ చేతుల మీదుగా ఆర్టీసీ కంట్రోలర్ ఆనందరావుకి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ... ప్రయాణికులకు బస్సు వేళలు తెలుపుటకు మైక్ సెట్ బహుకరించిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,చైర్మన్ కే వి బి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అందరికీ ఆదర్శప్రాయుడు.

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య



**సంస్థాన్ నారాయణపురం, జూలై 04(క్రైమ్ మిర్రర్):** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య విచ్చేసి అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, గిరిజనుల హక్కుల కోసం అల్లూరి సాగించిన మన్యం తిరుగుబాటు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శాఖ సహాయ కార్యదర్శి పందుల యాగిరి గౌడ్,నేతాజీ యువజన సంఘం సీనియర్ నాయకులు వీరమల్ల బాలరాజ్,విరమళ్ల యాదయ్య, మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, పల్లె రాములు, పందుల వెంకటేశ్వర్లు, సుక్క రాములు, జటగోని గంగరాజు, ఈద మల్లయ్య, బత్తిని మల్లేష్, వడ్డేపల్లి పవన్, వీరమల్ల కిష్టయ్య, కొండ రవి, చెరుకుపల్లి భాస్కర్, రేవనపల్లి గోపాల్, పెద్దగోని బిక్షం, సుక్క ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# శిల్పారామం లో అలరించిన వారంతపు సంస్కృతిక కార్యక్రమాలు.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎత్నిక్ హాల్ లో భరతనాట్యం , కూచిపూడి మరియు కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి నిత్య మనందరం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో రంగపూజ, పుష్పాంజలి, బొమ్మ బొమ్మ, ముద్దుగారేయశోద, గణేశా కౌతం, మామవతు శ్రీ సరస్వతి, మూషిక వాహన మొదలైన అంశాలను కళాకారులూ అన్వి, శ్రీనిక, తేజస్విని, ప్రియం, అనన్య, లక్ష్మీసహస్ర మొదలైన వారు ప్రదర్శించారు. జాతీయ మేధోపరమైన వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత సంస్థ నుండి కళాకారులూ తేజస్విని, సాహితి, మనస్విని, శ్రీకరీ , యజ్ఞేశ్ లు స్వాగతం కృష్ణ మరియు నటరాజ స్తోత్రం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి ప్రాచి శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో తరణ, కృష్ణ కవిత, గణేష్ వందన, రాజ్ జోగ్ మొదలైన అంశాలను ప్రియాల్, దివ్యశ్రీ, ఆరోహి, సంజన , అధ్య, అద్వికా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





## రామచంద్రారెడ్డి సౌజన్యంతో అనాథ విద్యార్థులకు అల్పాహార వితరణ

**ఎల్బీనగర్ జులై 4, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**మహబూబ్నగర్ కు చెందిన రామచంద్రారెడ్డి సౌజన్యంతో, కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ పిల్లల పాఠశాలలో ఉదయం అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, అనాథ విద్యార్థులకు అల్పాహార వితరణకు సహకరించిన రామచంద్రారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు సేవా సమితి తరఫున తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ముద్దంగుల తిరుపతి నియామకం..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ కి చెందిన ముద్దంగుల తిరుపతి ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఏఐసిసి కమిటీ సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ల తో పాటు తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, నాయకురాలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు, నాయకురాలకు శ్రేయోభిలాషులందరికీ ముద్దంగుల తిరుపతి కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విలువలకు కట్టుబడి రంగారెడ్డి జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు ప్రజల ఆశీస్సులు పార్టీ శ్రేణుల సహకారంతో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు పంపిణీ



**చౌటుప్పల్,జులై 4,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలంలోని స్థానిక రైతు వేదికలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్ లో భాగంగా రైతులకు శనివారం ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ పత్తి విత్తనాలను మొక్కలు ఎత్తు పెరగకుండా ఉండడానికి మెపి క్వాట్ క్లోరైడ్ను పిచికారి చేసుకోవాలని,మిగిలిన అన్ని పద్ధతులు కూడా సాధారణ పత్తి సాగులో లాగానే ఉంటాయని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ చింతలదామోదర్ రెడ్డి మాట్లాడుతూ...వ్యవసాయ అధికారి మరియు విస్తరణాధికారులు అధికారుల సేవలను ప్రతి ఒక్క రైతు తప్పక వినియోగించుకొని సాంకేతిక సలహాలను తీసుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను గడించాలని కోరారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పత్తి విత్తనాలను మరియు కంది విత్తనాలను సబ్సిడీలో అందిస్తుందని, ఈ వర్ష భావ పరిస్థితులను అనుకూలంగా జూలై 15 వరకు ఆరుతడి పంటల విత్తనాలను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్ రాకేష్ రెడ్డి, ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

# నేడు 'కన్నెపల్లి పంప్‌హౌస్' ను పరిశీలించనున్న కేటీఆర్..!!

- గోదావరి నీరు వృథా కాకుండా వెంటనే ఎత్తిపోతలు ప్రారంభించాలని డిమాండ్
- కేటీఆర్ రాకకు ముందే పంప్‌హౌస్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, లింగంపల్లి శ్రీనివాస్‌రావు
- గోదావరి జలాలను రైతుల అవసరాలకు వినియోగించాలన్న బీఆర్ఎస్ నేతలు
- కాళేశ్వరం ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరిశీలించారు. గోదావరి నదిలో ప్రస్తుతం సమృద్ధిగా నీటి ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో విలువైన నీరు సముద్రంలో కలిసిపోకుండా, కాళేశ్వరం ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను వెంటనే ప్రారంభించి నీటిని రిజర్వాయర్లకు ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేటీఆర్ రాకకు ముందుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్‌రావు పంప్‌హౌస్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది నుంచి పంప్‌హౌస్ ప్రస్తుత పరిస్థితి, నీటి లభ్యత, ఎత్తిపోతల సామర్థ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కేటీఆర్‌కు పంప్‌హౌస్ పరిస్థితులపై వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గోదావరిలో సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రభుత్వం పంప్‌హౌస్‌లను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం వల్ల భారీ మొత్తంలో నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మిడ్ మానేరు, మల్లన్నసాగర్, అన్నారం, సుందిళ్లతో పాటు ఇతర రిజర్వాయర్లను నింపడం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని పేర్కొన్నారు. నీటి లభ్యత ఉన్న సమయంలో ఎత్తిపోతలు చేపట్టకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, గోదావరి నీరు వృథా కాకుండా వెంటనే పంప్‌హౌస్‌లను ప్రారంభించి సాగునీటి అవసరాలను తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# జ్యువెలరీ దుకాణాల్లో సీసీ నిఘా తప్పనిసరి

### భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ శ్రీధర్



**రామకృష్ణాపూర్, జూలై 4 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలోని బంగారం, వెండి నగల దుకాణాల్లో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రామకృష్ణాపూర్ ఎస్ఐ జే. శ్రీధర్ సూచించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఆయన పట్టణంలోని పలు జ్యువెలరీ దుకాణాలను తనిఖీ చేశారు.దుకాణాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, రికార్డింగ్ సామర్థ్యం, కవరేజీని పరిశీలించారు. ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, 24 గంటలు నిరంతరం పనిచేసేలా చూడాలని సూచించారు. డీవీఆర్‌ను సురక్షిత ప్రదేశంలో భద్రపరచాలని, అవసరమైనప్పుడు రికార్డింగ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.దుకాణాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వ్యాపారులకు సూచించారు. భద్రత విషయంలో పోలీసు శాఖతో సమన్వయం కొనసాగిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీధర్ కోరారు.

# కన్నెపల్లి పర్యటనను విజయవంతం చేయండి : ఆకుల శివ

- నేడు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించనున్న కేటీఆర్
- గోదావరి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్
- పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు మహాదేవపూర్ మండలంలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని సూరారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం గోదావరి నదిలో సమృద్ధిగా నీటి ప్రవాహం కొనసాగుతున్నప్పటికీ ఆ నీటిని సద్వినియోగం చేసుకోకుండా వృథాగా సముద్రంలోకి వెళ్లనివ్వడం బాధాకరమన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను పూర్తిస్థాయిలో వినియోగించి గోదావరి జలాలను రిజర్వాయర్లకు ఎత్తిపోసేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కేటీఆర్ కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించడంతో పాటు గోదావరి జలాల వినియోగంపై పలు సూచనలు చేయనున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి అవసరాల దృష్ట్యా ఈ పర్యటన ఎంతో కీలకమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆకుల శివ కోరారు. రైతుల ప్రయోజనాల కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# రాళ్లకత్వలో అక్రమ కంకర క్వారీలు, క్రషర్ యూనిట్లపై గ్రామస్తుల పోరాటం

- హైకోర్టు, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతి
- దుమ్ము, శబ్ద కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో
- రైతుల పంటలు, భూములకు నష్టం.. ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని ఆవేదన
- ఉన్నతాధికారులకు వినతిపత్రాల ప్రతులు పంపిన గ్రామస్తులు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 04:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులో అక్రమంగా కొనసాగుతున్న కంకర క్వారీలు, క్రషర్ యూనిట్లను వెంటనే నిలిపివేసి తొలగించాలని కోరుతూ గ్రామ ప్రజలు మండల తహసీల్దార్, మండల మేజిస్ట్రేట్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు. హైకోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ క్వారీలు, క్రషర్ యూనిట్లు యథావిధిగా కొనసాగుతున్నాయని, సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రంలో గ్రామస్తులు పేర్కొన్న వివరాల ప్రకారం, కంకర క్వారీలు, క్రషర్ యూనిట్ల కార్యకలాపాల వల్ల గ్రామంలో తీవ్ర దుమ్ము, శబ్ద కాలుష్యం నెలకొని ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారని తెలిపారు. నిరంతరం వెలువడుతున్న దుమ్ము కారణంగా గ్రామంలోని ఇళ్లు, పాఠశాలలు, రహదారులు దుమ్ముతో కప్పుకుపోతున్నాయని పేర్కొన్నారు. అలాగే క్వారీలలో జరుగుతున్న పేలుళ్లు, భారీ యంత్రాల వినియోగం కారణంగా సమీపంలోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడే పరిస్థితి నెలకొన్నట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ముప్పు ఏర్పడటమే కాకుండా ప్రశాంత వాతావరణం పూర్తిగా దెబ్బతింటోందని తెలిపారు. రైతుల వ్యవసాయ భూములపై దుమ్ము పేరుకుపోవడంతో పంటల దిగుబడి తగ్గిపోతోందని, చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యత కూడా తీవ్రంగా దెబ్బతింటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు, పచ్చదనం, జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని, భవిష్యత్ తరాలకు ఇది ప్రమాదకర పరిస్థితులను తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్రమ క్వారీల అనుమతుల్లో లోపాలు ఉన్నందున ప్రభుత్వం సంబంధిత యాజమాన్యాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసిన విషయం విదితమేనని, అయినప్పటికీ యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలు, హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా కార్యకలాపాలు కొనసాగించడం చట్ట విరుద్ధమే కాక ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోందని గ్రామ ప్రజలు ఆరోపించారు. మండల మేజిస్ట్రేట్ హోదాలో తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అక్రమంగా కొనసాగుతున్న కంకర క్వారీలు, క్రషర్ యూనిట్లను నిలిపివేయించి, పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. అలాగే వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించి గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రం ప్రతులను సంగారెడ్డి జిల్లా కలెక్టర్, అదనపు డైరెక్టర్ మైనింగ్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి కూడా పంపినట్లు గ్రామస్తులు తెలిపారు. అక్రమ క్వారీలపై సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



# విశ్వనాథ్ ఆలయ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలి

- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్

**మంచిర్యాల, జూలై 4 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాలలోని విశ్వనాథ్ ఆలయ పాలకవర్గ చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఆలయం ఎండోమెంట్స్ శాఖ పరిధిలోకి వచ్చినప్పటి నుంచి పాలకవర్గ చైర్మన్ పదవికి ప్రధానంగా అగ్రవర్ణ వర్గాలకు చెందిన వారినే నియమిస్తున్నారని పేర్కొన్నారు. పాలకవర్గ నియామకాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలయం అన్ని వర్గాల భక్తులకు చెందినదేనని, పాలకవర్గంలోనూ అదే స్ఫూర్తి ప్రతిబింబించాలని అన్నారు. ఇన్నేళ్లుగా కొనసాగుతున్న పాలనలో ఆలయం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని, ప్రస్తుతం నిత్య నిర్వహణలోనూ ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇకనైనా పాలకవర్గాన్ని సామాజిక సమతుల్యతతో ఏర్పాటు చేసి, చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.





# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

- వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు..
- పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 04:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయ నాయకుడని, ఆయన త్యాగం, ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# భారతీయ శాస్త్రీయ నృత్యాలకు వేదికగా 'నృత్య దేవ అర్చన'

**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలను పరిరక్షించి, యువ కళాకారులను ప్రోత్సాహించేందుకు డొయన్స్ కాలనీలోని శ్రీ నారాయణి నాట్యాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నృత్య దేవ అర్చన' రెండవ వార్షిక వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పలువురు కళాకారులు మహతి భిక్షు కూచిపూడి నృత్యం, సబర్నిక్ డే ఒడిస్సీ భారతీయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా నారాయణి నాట్యాలయ వ్యవస్థాపకుడు ప్రముఖ భరతనాట్య గురువులు సంతోష్ కుమార్ తమాంగ్ మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ నృత్యాల అసలైన సంప్రదాయాన్ని భావితరాలకు అందించడంతో పాటు యువ కళాకారులు తమ ప్రతిభను అందరి ముందుంచే వేదికగా నిలిపే లక్ష్యంగా నృత్య దేవ అర్చన ట్రస్ట్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల ప్రతిభావంతులైన కళాకారులకు మరిన్ని ప్రదర్శన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.






## దేశంలో న్యాయ సంస్కరణలు అత్యవసరం: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్‌లో జాతీయ లీగల్ ఎన్‌క్లేవ్--2026**

**రాజ్యాంగ పరిరక్షణలో యువత పాత్ర కీలకమన్న మంత్రి**

**హాజరైన చెన్నూర్, మందమర్రి యువజన కాంగ్రెస్ నాయకులు**

**మంచిర్యాల జూలై 4 (క్రైమ్ మిర్రర్):** దేశంలో న్యాయ సంస్కరణలు అత్యవసరమని రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని కేవీఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో నిర్వహించిన నేషనల్ లీగల్ ఎన్‌క్లేవ్--2026 సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, అందుబాటులో ఉండే న్యాయవ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి న్యాయ నిపుణులు, న్యాయవాదులు, లా విద్యార్థులు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, న్యాయ సంస్కరణలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్, లా విద్యార్థి మొహమ్మద్ ఇలియాజుద్దీన్, మందమర్రి మండల జనరల్ సెక్రటరీ బియ్యాని రవి కిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్లాసులు, పండ్లు పంపిణీ

**కోదాడ జులై 04 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ లో ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గం ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రం మరియు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం విద్యార్థులకు శనివారం స్టీల్ గ్లాసులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బత్తిని కృష్ణమూర్తి సూర్యాపేట జిల్లా జర్నలిస్టు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యానికి మేలు చేసే స్టీల్ లేదా గాజు గ్లాసులను ఉపయోగించాలని అవగాహన కల్పించారు. ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం అంజి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు అవసరమైన సేవలు అందించడంలో ప్రెస్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బాణాల అబ్రహం, ప్రధాన కార్యదర్శి బి నాగరాజు, కోశాధికారి షేక్ నూరుద్దీన్, జగన్, వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాతనపల్లి కౌన్సిల్‌లో 18 ఎజెండాలకు ఆమోదం

**వర్షాకాల పనులు, పారిశుద్ధ్యం, తాగునీటి ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్**




**రామకృష్ణాపూర్ జూలై 4 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశంలో 20 ఎజెండా అంశాల్లో 18 అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. శనివారం చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ ఏ. మారుతి ప్రసాద్ ఎజెండా అంశాలను సభ్యులకు వివరించారు. మొక్కల కొనుగోలుకు సంబంధించిన రెండు అంశాలను ఖచ్చితమైన అంచనాలతో తదుపరి సమావేశంలో ప్రవేశపెట్టాలని సభ్యులు నిర్ణయించారు.వర్షాకాలంలో అత్యవసర రహదారి మరమ్మతుల కోసం స్టోన్ డస్ట్, వెట్‌మిక్స్ కొనుగోలు, నర్సరీ నిర్వహణకు టౌన్ లెవల్ ఫెడరేషన్ (టీఎల్‌ఎఫ్) ద్వారా నాలుగు నెలలపాటు ఆరుగురు కార్మికులను నియమించడం, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు నుంచి మట్టిని తరలించడం, కార్యాలయ అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ఏడాది కాలం ఆరోగ్య బీమా కల్పించడం, తాగునీటి లీకేజీల నివారణకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు సమావేశం ఆమోదం తెలిపింది.ప్రస్తుతం పనిచేస్తున్న సిస్టమ్ అసిస్టెంట్ సేవా కాలాన్ని పొడిగించడం, చైన్‌సా, పోర్టబుల్ వాటర్ పంపు కొనుగోలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన టెంట్, సౌండ్ సిస్టం, తాగునీటి సరఫరా బిల్లుల చెల్లింపు, రోడ్ల పక్కన పెరిగిన పిచ్చిమొక్కల తొలగింపు, కాల్వల శుభ్రత కోసం బ్యాక్‌హో లోడర్ కొనుగోలు, మూడు నెలలపాటు 30 మంది పారిశుద్ధ్య కార్మికులను టీఎల్‌ఎఫ్ ద్వారా నియమించేందుకు కూడా సభ్యులు ఆమోదం తెలిపారు.శ్రీనివాస గార్డెన్ నుంచి ఎంఎన్‌ఆర్ గార్డెన్ వరకు రహదారిపై ప్రమాదాల నివారణ కోసం రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రతి ఇంటికి పంపిణీ చేయాల్సిన మొక్కలు, సెంట్రల్ డివైడర్‌లో నాటేందుకు అవసరమైన మొక్కల కొనుగోలుపై అంచనాలు సిద్ధం చేసి తదుపరి సమావేశంలో ఆమోదానికి తీసుకురావాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారి కె. సతీష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి కిరణ్, ఎస్ఐ ఆర్. సునీల్ కుమార్, సీనియర్ అకౌంటెంట్ ఇ. వీరన్న, టీపీఎస్ బి. రాజ్‌కుమార్, టీపీబీఓ సాయి నిఖిల్‌తో పాటు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత


**2 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి నాదర్‌గుల్ 57వ డివిజన్ పరిధిలోని అల్మాస్‌గూడ స్వేచ్ఛ నివాస్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వినాయక్ హిల్స్‌తో పాటు పరిసర కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. చెరువుకు డ్రైనేజీ అవుట్‌లెట్ ఏర్పాటు కోసం ఇప్పటికే 2 కోట్లతో ఒక పనికి పరిపాలనా అనుమతులు లభించాయని, మరో రెండు పనులకు కూడా త్వరలో 2 కోట్ల చొప్పున నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఓర్పుతో సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. జిహెచ్ఎంసి పరిపాలనా ప్రక్రియల కారణంగా కొన్ని పనులు ఆలస్యమైనప్పటికీ, ప్రస్తుతం పనులకు వేగం పెరిగిందన్నారు. వినాయక్ హిల్స్ ఫేజ్--2లో సబ్ రోడ్ల నిర్మాణంతో పాటు మిగిలిన అభివృద్ధి పనులన్నింటినీ దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్లు, రిజర్వాయర్లు, ప్రధాన రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేస్తూ, మిగిలిన పనులను పూర్తి చేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని, ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసుకోవచ్చని, కానీ ప్రజా అభివృద్ధిని రాజకీయాలకు బలి చేయవద్దని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. చెరువుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని, గతంలో అభివృద్ధి చేసిన చెరువులు, వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్, బ్యూటిఫికేషన్ పనులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు బోయపల్లి శేఖర్ రెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల కృష్ణ, జాలే సరిత రెడ్డి, ఆకుల సరిత, గీతా, గాయత్రి, అధికారులు ఏఈ హరీష్, హరిణి, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ సంపత్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్**



**ఆత్మకూరు(ఎం),జులై 04/క్రైమ్ మిర్రర్:** తెలంగాణా రైతాంగ సాయుదపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో అధికారికంగా ఆ మహనీయుని వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు . కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు . ప్రతి ఒక్కరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు . దేశ్ ముక్ లను , పటేల్ లను , దొరల ఆగడాలను ఎదురించిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు . ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ , కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..!



■ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

■ తలకొండపల్లిలో ప్రారంభమైన ఉచిత కంటి మెగా శిబిరం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (తలకొండపల్లి):** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ సహకారంతో తలకొండపల్లి మండలం దేవకీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి మండల ప్రజల నుంచి భారీ స్పందన లభించింది మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి కంటి సమస్యలు ఉన్న చాలామంది శిబిరంలో తమ కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా అందించాలనే లక్ష్యంతోనే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కంటి సమస్యలను ప్రతి ఒక్కరు శిబిరానికి వచ్చి సంప్రదించాలని సూచించారు.“ఐక్యత ఆరోగ్య భరోసా” కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నాలుగు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులైన శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త భాగస్వామ్యంలో విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు ఐదవ శిబిరాన్ని తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. కంటి చూపు భగవంతుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని, చిన్నచిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ ముందస్తుగా కంటి పరీక్షలు చేయించుకుని ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు,కంటి శుక్లాలు ఉన్న వారికి ఇక్కడే ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్‌లో పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 569 మంది నిరుపేద కుటుంబాలకు చెందన పేషేంట్లకు ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు,10 వేల మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు,ప్రజల ఆరోగ్యమే తమకు అత్యంత ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజా సేవను చేతల్లో చూపిస్తున్న నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కొనియాడారు. వందలాది మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు, వేలాది మందికి ఉచిత కంటి అద్దాలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.. శంకర నేత్రాలయ సభ్యులు నారాయణ రెడ్డి, ఎంపీడీవో ఎం.సీతారావమ్మ, స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు భారతమ్మ, అనిత శ్రీనివాస్, జంగమ్మ బాలస్వామి, నిర్మల శ్రీశైలం, కళ్యాణ్ నాయక్, ఉప సర్పంచ్ లు ఈశ్వర్ ముదిరాజ్, విజయ్ కుమార్ గుప్తా, రమేష్ యాదవ్, నరసింహ, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా, మాజీ సర్పంచ్ లు వెంకట్రాం రెడ్డి, అనురాద నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు డేవిడ్, అనిల్, రవీంద్ర రెడ్డి, వైద్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవఖానాల ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలి :పద్మావతి రెడ్డి

**కోదాడ జులై 04 క్రైమ్ మిర్రర్:** కోదాడ:గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న పల్లె దవఖాన లో నిరుపేదలకు వైద్యులు కార్పొరేట్ వైద్యం అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు శనివారం చిల్కూరు మండల పరిధిలోని నారాయణపురం( పాతే అన్నవరం ) గ్రామములో టి జి ఎం ఐ డి సి నిధుల నుండి మంజూరైన 20 లక్షల రూపాయల తో నిర్మించిన పల్లె దవఖానాను సూర్యాపేట డి ఎం అండ్ హెచ్ వో వెంకటరమణ,, స్థానిక సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలందరికీ నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం వైద్య రంగానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పెద్దపీట వేస్తుందని తెలిపారు గ్రామములో ప్రతి ఒక్కరూ పల్లె దవాఖానాలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం వంతులుగా ఉండాలని తెలిపారు దవఖానాలు పనిచేసే వైద్యులు సిబ్బంది, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించి గ్రామ ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయమ్మ గ్రామములోని మౌలిక సదుపాయాలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా ఒక్కొక్కటి అమలు చేస్తున్నానని మిగిలిన సమస్యలు కూడా పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ గంధం లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందిరి వీరబాబు, సిపిఐ కార్యదర్శి కందుకూరి శ్రీను, వార్డు మెంబర్ మండవ గోపయ్య, కొండ సైదయ్య,కీసర కొండలు, సూర్యాపేట డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ మాధవ కుమార్ పిహెచ్సి చిల్కూరు మెడికల్ ఆఫీసర్ సుభాష్ ఎంఎల్ హెచ్పి భగవాన్ వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళి: ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు(ఎం),జూలై 04/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు.దొడ్డి కొమురయ్య ఆశయాలు సమాజానికి నేటికీ మార్గదర్శకాలని,సామాజిక న్యాయం,సమానత్వం,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, అధికారులు,దొడ్డి కొమురయ్య అభిమానులు,కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# పుల్లాయగూడెంలో సర్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

**ఆత్మకూరు(ఎం),జూలై04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామంలో శనివారం రోజు కోనసాగుతున్న సర్(ఎస్ఐఆర్)కార్యక్రమంలో గ్రామ సర్పంచి నర్రాముల రామ లింగయ్య యాదవ్ పాల్గొని ఓటర్లు తమ వివరాలు ఫారంలలో పూర్తి స్థాయిలో పూరించాలనీ గ్రామ వయోజనులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, జిపిఓ వీరన్న,బిఎల్ఓ చారి, ఆపరేటర్ నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

